విభజనానంతర కవిత్వం-2014

# భైరవ శతకం

(ఛందో బంధ రహితం)



## డాక్టర్ లంకా శివరామప్రసాద్

విభజనానంతర కవిత్వం-2014

# భైరవ శతకం

✧✧— (ఛందో బంధ రహితం) —✧✧

డాక్టర్ లంకా శివరామప్రసాద్

# భైరవ శతకం

(ఛందో బంధ రహితం)

by

**Dr. Lanka Siva Rama Prasad**

✧✧✧——————————✧✧✧

September 2014

All rights reserved

Copyright @ 2014

by **Dr. Lanka Siva Rama Prasad**
Head of the Department
Cardiothoracic & Vascular Surgery
**Prathima Institute of Medical Sciences**
Nagunur Road, Karimnagar - 505 417, Telangana.

Published by:

**Dr. Lanka Siva Rama Prasad**
**Srijana Lokam / Writer's Corner**
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 8897849442
Email: lankasrprasad@gmail.com

Distributed by-
All leading book centers
Visalandhra Publishing House
Navodaya Publishing House

**E-book: www.kinige.com**

Price : ₹ **50** **$ 4**

Cover Design : Adopted from **Craig Frazier**
Post Script : **Prakash Pula**

Printed at :

**Vasavi Printers**
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364

*This book is presented to...*

# ప్రస్తావన

శ్రీలు పొంగే జీవగర్రగ
శ్రీలు శ్రీశ్రీలు కవితాశ్రీ సిన్మాశ్రీ పద్మ
శ్రీలు కొల్లలుగా ఆరోగ్య
శ్రీలు ప్రవహించు తెలుగుశ్రీ నది, భైరవా!

రెండువేల పధ్నాలుగులో
రెండుగా విభజింపబడిన తెలుగు ప్రజలు
రెండు పక్కలా ఎన్నుకొనిరి
రెండు చంద్రుళ్ల నిల, చకోరాక్షులై, భైరవా!

పంతం పట్టుకుకూర్చుని
అంతం చేస్తా ఆంధ్రా పార్టీలనంటున్న కెసిఆర్;
స్వంతం కాదీ తెలుగు నేల న
నంతంగా పాలించేందు కంటున్న బాబు, భైరవా!

తెలంగాణాలో కాంగ్రేసు
వెలుంగుతగ్గి సకల కళావిహీనం కాగా
బలంగా ఉన్న కోస్తా కల
కలంలో గాలిలో దీపంగా కదిలెను, భైరవా!

# భైరవ శతకం

1. అటు సీమాంధ్ర; తెలంగాణా
ఇటు; ఎటు పోవాలో తేలకతబ్బిబ్బై మబ్బులు
మటు మాయమయ్యాయో ఏమో
చిటపట చినుకులు కరవై చిక్కొచ్చె భైరవా!

2. అన్నదమ్ముల్లు కొట్టుకుంటే
అన్నీ అనర్థాలే గదా అన్నా, ఎన్నో లెక్కలు
ఉన్నాయన్న స్వార్థపరుడై
చిన్నోడిని చిన్న బుచ్చి చిచ్చుతెచ్చె భైరవా!

3. అటు బాబిటు దొర పైన మోడి
ఎటు చూడాలో తెలిసిన వాడికే కుంపటీ కోడీ
అటు యిటు ఎటు తెల్లారినా
ఎటు పోవును తెలుగోడి వేడీ వాడీ, భైరవా!

4. కలలే నా జీవితమంతా
కలల బడ్జెట్టు బండొచ్చి, కష్టాలు తీరేనా?
కలలు కల్లలై కలిగే
కలకలాన్ని వెళ్లగక్కేది కలమే భైరవా!

5. వానా వానా అని వగిస్తే
వానా కాలం బదులు దావానలం దాపురించె
వానాశలు వట్టిపోయి దీ
వానాలై రైతుకూలీలు దీనులైరి భైరవా!

6. అదుగో సదానంద గాడీ
కదుల్తున్నది ప్రగతిరథపు బాడీ, మోడీ
అదుర్షైనా మదుపర్లకు
బెదురు పుట్టి మార్కెట్క్యాలెన్ కుప్పగ భైరవా!

7. క్రాసింగు దగ్గర గేటుంటే
కాసిని ప్రాణాలైనా దక్కేయని కొందరు మరి
కాసేపాగుంటే బాగుండేది
కాసింత తొందర తోసింది కాటికి, భైరవా!

8. అప్పిచ్చి వాడు, వైద్యుడు
చెప్పినట్లు చెయ్యాల్సి వచ్చె బి.పి షుగరెక్కువై
అప్పిచ్చుట యీరోజుల్లోన
చెప్పిచ్చుకొని గొట్టించుకునే చిత్రమే, భైరవా!

9. ఎప్పుడెడతెగక పారే యే
ర్లిప్పుడెక్కడున్నాయి మురుగు కాల్వలు తప్ప;
తప్పు పక్కోడిపై నెట్టి తా
తప్పుకునే త్రాష్టుల బందీ ధరిత్రి భైరవా!

10. చంద్రుల్లిద్దరు తెలుగు దేశ
సంద్రమథనా జనితామృతా స్వాదనా కేళిన్ న
రేంద్రులై పొందిరి సంపదల్
ఇంద్రియాలుప్పొంగ; ప్రజల్కేమిస్తురో భైరవా!

11. చెంచాడు విషమప్పిస్తావా
బాంచను, లంచాలడిగే కంచర గాడి దొకటి
కొంచెం కొంచెం కొలుస్తున్నది
కుంచం తిరగేసి మన్నే మా కంచంలో, భైరవా!

12. ద్విజుడంటే యెవడు రెండు
విజన్లు గలవాడని రివిజన్ల వాదం కాగా
అజుడి సృష్టిని 'మను' డి
విజన్లు చేసిన ఊరికి వెళ్లకు భైరవా!

13. విస్తరిస్తామని విప్రోలు
బిస్తరిస్తే వడ్డించిన విస్తరిస్తాము కాని
దోస్తూ! కాస్త చూడు వాస్తని,
మస్తుగ మాట్లాడి రంబానీయస్తులు భైరవా!

14. ప్రతి రైతుకు ఐప్యాడ్ ఇచ్చే
ప్రతినలు బాగే కాని ఎరువు నీరు కరెంటు
ప్రతిరోజరువూ కరువై
ప్రతిపాదన పాదులోనే పాతరా భైరవా!

15. ముందడుగు కౌన్సిలింగుకా?
ముందడిగారా నన్నని తమ్ముడు మూతి బిగించి
ముందర కాళ్లకు బంధాల్తో
ముందుకు పోనీక తానడ్డె మోకాలు, భైరవా!

16. చట్ట ప్రకారమే స్థానికత
చుట్ట ప్రకారము కాదని చంద్రుడెంతరచినా,
చట్టము చుట్టము కష్టాలై
చట్టు బండలయ్యె చదువుల్చిక్కుల్లో భైరవా!

17. స్తానికత కత తెలియకా
స్తానపు కొల్వుకొరకర్థిస్తే ప్రజ కు దొరకు
స్తాన భ్రంశము చెందిన గతా
స్తాన వాగ్దాన తరంగాల తళుకులే భైరవా!

18. అక్కరకు రాని చట్టము
చక్కని జాబివ్వని చదువు, చిక్కుల బతుకున్
ఎక్కిన కదలని బైకు నెం
చక్కా వదిలి విదేశాలకు చెక్కేయి, భైరవా!

19. కారాకథ చేరా రాతలున్
గోరా హేతువు అంబేద్కరా లోచనా ధోరణి
ధారా కవిత, మీరా భక్తి
ఔరా యనిపించు నెవ్వారికైనను, భైరవా!

20. ఎప్పటి కేది దొరికితే
అప్పటి కా తప్పతాగి పెళ్లాము బిడ్డలను
తిప్పల పాల్జేసి దుష్టుడై
తప్పించుకు తిరుగువాణ్ణి తన్నుము, భైరవా!

21. తన స్పీడే, తన శత్రువు
తన వెహికులు తనకు రక్ష, దీవెన లైసెన్సు,
తన ఇన్సూరెన్సే దైవము
తన నెగ్లిజెన్సె ధననష్టమీధరలో, భైరవా!

22. స్కీములు తెచ్చిన డబ్బులు
స్కాముల నెలవై మునిగిరి సొంతం జనులు
హేమంబు దాచి దాచి దొంగ
స్వాముల కర్పించే ఆసాముల వలెరా భైరవా!

23. మత్తయి రాసిన పొత్తంలో
మత్తడిగ రాలేదా నెహ్రూ మనోజ్ఞ రహస్యాల్,
పుత్తడి సోనియా గుట్టంతా
ఇత్తడేని నట్వర్‌సింగంటే విన్నావా, భైరవా!

24. నేనూ పుస్తకం రాస్తానని
పూనకమొచ్చి ప్రతొక్కరూ పూనుకుంటే, చానా
చానా నిజాలు వరదలై
వానలై ముంచెత్తా, చెత్తేర వశమే, భైరవా!

25. భూగర్భాన దాగున్నవి నిం
డుగ ఖనిజాలా? లేక నాయకులు పాతి
పెట్టగ బయటపడ్డ నిజాలా?
గీగర్ కౌంటర్లకే దొరకనివవే భైరవా!

26. కరెంటు లేక పల్లెటూళ్లు
పారెంటు టీచరు గైడెన్సు పొందక పిల్లలు
టూరెంటు కష్టాల బతుకులు
వారెంటివ్వని వరదల్లో వగచును భైరవా!

27. పెట్రోలు ధర తగ్గిస్తామని
మెట్రోరైళ్లతో ట్రాఫిక్ జాములకు స్వస్తని
కంట్రోల్ చేసామిన్ ఫ్లేషన్నని
ఇంట్రో లిచ్చిన నేతలేరేంటింట్లో, భైరవా!

28. పట్టాలు తప్పిన రైలు ఓ
పట్టాన ఆగుతుందా? పట్టీపట్టని నేతల
ఉట్టుట్టి మాటకు దిగుతుందా
ఉట్టి కెక్కిన ధరల పట్టీ ఊరకే, భైరవా !

29. నేతులు తాగారు తాతలు
మూతులు మావి వాసన చూడుడు మీరంటూనే
గోతుల్లోలోకి దింపి, అవి
నీతుల్లో స్నానమాడు నేతల రీతులే, భైరవా!

30. కాలే కడుపుతో వాడుంటే
కాలేజీలో చదివి గట్టెక్కుట సాధ్యమా? మె
కాలే దారిని వదలివెద
కాలే దైనా కొత్తదారి, ఆకలే లేనిది, భైరవా!

31. కౌరవులు నూరుమందైనా
గౌరవంగా బదికారు బదికినన్నాళ్లెంచక్కా
మరి పాండవు లేవురే కాని
హరి లేకుంటే వారి పని హుళక్కేగా, భైరవా!

32. మిలమిల మెరయు నాణెముల
గలగల మోగును డబ్బున్న వాళ్ల ఖజానాలు.
ఫెళఫెళ లాడే కొత్తనోట్లలా
కళకళలాడును మోములు కదరా భైరవా!

33. సలసల కాగే ఎండల్లోన
విలవిల లాడుతూ విధి నిర్వర్తించు వారటు;
గలగల పారే ధన ప్రవాహ
మిలమిలలు చూస్తూ మిడిసే వీరిటు, భైరవా!

34. పంచ పాండవులెందరంటే
మంచపు కోళ్ల లెక్కచెప్పే వంచక ద్రోహుల
పంచనన్ లంచాలు తినక
మంచివారి ప్రపంచమున మసలుము, భైరవా!

35. హాలికుడైనా మహావర్కు
హాలికుడైనా ఒకపరి తలొగ్గి నిత్యాల్కు
హాలికుడైనాక నీనా సల
హాలిక చెల్లవు 'హాహా' అన్నా సరే భైరవా!

36. గజమిప్పుడు వేలల్లోనని
గజగజ వణికెను భయభయంగా రియలెస్టేటు,
గజమైరావతమైనాక
గజమ్మిథ్య పలాయనమ్మిథ్య గాంచిరే, భైరవా!

37. మాలులు, హమాలులు తోట
మాలులు, నిత్యశ్రామికులు మాయమై, షాపింగు
మాలులు, కాంప్లెక్సులు, వైను
మాలులు, కాల్సెంటర్ల కాలమిదిరా భైరవా!

38. భూమి నాది యన్న ఫక్కున
భూమి నవ్వును కదా భూభుక్కుల్గాంచిఁ, జన్మ
భూమి నే గౌరవించని దుష్ట
భూమీశు లంధకబంధుల భక్షించుము భైరవా!

39. ఏదీ రియలెస్టేటు? యే
దేదీ కొండలు గుట్టలు పిండి పృధుచక్రవర్తి
చదును చేసిన పృథివిదేనా?
ఇది సరిపోతుందా? కావాలా ఇంకింత? భైరవా!

40. వగరు చిగురు తిని కోయిలల్
పొగరెక్కిన గొంతుల పాడిన యుగళగీతపు
అగరు పరిమళాల మామా
నగ రామ్ర వనములయ్యె కోవెలలుగ, భైరవా!

41. మానవుడని మనమను మాట
మనుజుడు, మనువు, మనిషి, మ్యానుగా మారినా
మనసున్న వాడే మనిషి దుఃఖ
మున బుట్టి సుఖముల నాశించి మునుగు, భైరవా!

42. పేపరులో 'నేము'ందని ఊరూ
పేరు లేని కారు కొన్నవాడి సంపాదన, రి
పేరులకే చాలక తా ప్రి
పేరు కాని దుఃఖాన బ్యాంకుల పాలాయె భైరవా!

43. కంత్రీ లెక్కువున్న కంట్రీలో
మంత్రాలకు రాలుసుమా చింతకాయలు; జగత్
జంత్రీలు, జగత్కిలాడీల్ భ
జంత్రీలు మంత్రులు కదా! అంతా మాయే, భైరవా!

44. ఎందుకయా వృథా బందులు
బందూకుల నీడలో పడ్డ ఇబ్బందుల్ చాలవా? రా
బందులవిగో నింగిపై, తమ
బందుగులతో, సిబ్బందితో బహుళంగా భైరవా!

45. వచ్చేప్పుడేం తెచ్చావని నువ్
చచ్చేప్పుడు పట్టుకుపోడానికి? ఉన్నన్నాళ్లూ
సచ్ఛరిత్రుడిగా బ్రతికి
మచ్చలేని చంద్రుడ్లా నిష్క్రమణమే భైరవా!

46. ఊరగాయా యేడు హుళక్కే
కూరగాయలు కొనబోతే క్రూరగాయాలే కదా
ఊరూ వాడా చిన్నా పెద్దా సో
మరులయ్యాక విప్లవం కనుమరుగే, భైరవా!

47. ఊరకే తిని బలిసినోడికి
ఊరపిచ్చుకా లేహ్యం బెడితే ఊరుకుంటాడా?
ఊర కుక్కల్లాంటి నీచుల్కి
ఊరేగే పదవులిచ్చి ఉరేస్కున్నావ్, భైరవా!

48. గోడక్కొట్టిన కన్నము, ప
గోడికి పెట్టిన ప్రాణభిక్ష, పాము చెలిమి, దొం
గోడికి తాళం చెవి, ఆడం
గోడికి అచ్చరతో పెళ్లి అచ్చిరావు, భైరవా!

49. అడుగు జాడ గురజాడది
అడిగి చూడెవర్నైనా? తెలుగు భాషింగ్లీషు
అడుగుకు మడుగులొత్తి అ
ట్టడుగుకు పోకముందే పట్టుకో, భైరవా!

50. చేనేతకు భవి తుందని
మా నేతలు బల్ల గుద్ది మాట్లాడిరి గానీ
నేనేమిటి నా బతుకేమి
టనే దిగులే నేతన్నకురితాడాయె భైరవా!

51. బార్లాగా డోర్లు తెరిచుంటే
బార్లోకి పోయుద్దర బీర్లడిగే బేవార్సుకు
కార్లో షికారెళ్లే గర్లు, బే
కార్ల చీప్‌ట్రిక్కులకు పడ్తుందా జారి, భైరవా!

52. ఎవడు దాతెవడు దూత?
పవరు రాజకీయాలలో ప్రతొక్కడూ నేత!
ఎవడు రాజెవడు రైతు?
కవరున్న తోడేలా మేకట కానుము, భైరవా!

53. విద్యుదావేశం రైతుకొస్తే
మద్య వీరంగం చేసిందెవరు, మండించెందెవరు?
విద్యావంతుడైన పోలీసే
సద్యాలోచన మాని లాఠీవిసరొచ్చా భైరవా!

54. అన్నదమ్ముల తగాదాలో
అన్నీ పోగొట్టుకుంటారన్న కథేగా భారతం!
అన్నీ తెలిసిన మననేత
లెన్నాళ్లీదుతారీ తెలుగు అఖాతం, భైరవా!

55. కలలుగని ఆ కలువ
కలువల రేనికి తా వెలుగు వాకగ మారెన్,
కలవరమై ఆ నెలవంక
కలకలపు కాలుని జటలో కలువాయె, భైరవా!

56. రుణమాఫీలంటే ఇంత దా
రుణమా అని రిజర్వుబ్యాంకు రివర్సు కాగానే
రుణమాఫీ వాగ్దాన చంద్రక
రుణ కాంతులయ్యె అరుణకిరణాలుగ భైరవా!

57. నువ్వెక్కడ పుడితే అక్కడ
కెవ్వుకేక్కై పోటీ చెయ్యి; నేనెక్కడ పుడ్తే ఆ
దవ్వుకు పోయి బతుకౌతా,
నవ్వుల పాలాయె ఈ కవ్వింపు నడక, భైరవా!

58. ఆ వూళ్లో పుట్టి పోటీ చేస్తా
వీ వూళ్లో! విభజన రేఖలీ ఊళ్లకు లేవా?
ఆవూదూడా గిత్తా ఏ ఊరి
వావూర్లోనే ఉండాలనడం భావ్యమా, భైరవా!

59. నాలుగు రకాల పాలన
తెలుగు పూదోటకిన్నాళ్లు తెగులై సోకగ
వెలుగుల్లుప్తమై ఎలుకల
కలుగుల, చీకటి పులుగుల కిల్లాయె, భైరవా!

60. గీత వ్రాసి నుదుట బ్రహ్మ,
గీతగీచి లక్ష్మణుడు, తా గురువై భగవత్
గీత బోధించిన కృష్ణుడు
గీతల్గీచిన కాలరధపు గీతాలే భైరవా!

61. ఫీజెక్కువైందని డాక్టర్ని
ఫోజెక్కువైందని యాక్టర్ని, పోలీసు ఫోర్సుని,
బూజెక్కువైందని సర్వెంట్ని
పూజెక్కువైందని  ఇల్లాల్తో పలకకు భైరవా!

62. తెలుగా కాశాన వెలుగు
కలువ చంద్రు డిటువైపు నారాచంద్రుడటు, పం
తాలు వీడి శుక్ల కృష్ణ ప
క్షాలు చంద్రునికి సహజమనుకోవలె, భైరవా!

63. ఎబొలా వైరసొస్తుందని
లబోదిబోమని ఏడిస్తే లాభమేమిటయ్యా?
మొబైలు వెర్రి వైరసులకు
బైబై, వీడ్కోలు పాడేస్తేనే బతుకు, భైరవా!

64. ఒక గీత జీవనగీత, ఇం
కొక గీత తాటి తోపులో ఊపిచ్చే మధుగీత.
ఒక గీత కుంచెది, ఇం
కొకగీత విభజన వికృత గీతమౌ, భైరవా!

65. సరిహద్దులు గీసుకొనడం
సరిగా లేకుంటే, బుద్ధులప సవ్యమైనపుడు,
సరిగమలన్నీ అపస్వర
సరీసృపాలై ప్రతిరోజూ సమస్యే, భైరవా!

66. ఓట్లేసారు గదా ప్రజలని
నాట్లేసే కాలంలో కోతల నాపకపోతిరా,
ఏట్లో వరదొచ్చి ఇళ్లూ జనం
కాట్లోకి కొట్టుకుపోయిన కథౌను భైరవా!

67. ఆగమనానంతర ప్రకటన
ఆగష్టస్ సీజరు జనగణ నాజ్ఞాకాలంలోనే!
ఆగమాగమై బెత్లెహేము
రాగా, ఆ లోగిల్లో జనించె రక్షకుడు, భైరవా!

68. ఆగష్టు సంక్షోభం యెరుకే
ఆగమన నిర్గమనాల మాసమని గుబులు!
ఆగష్టు పదిహేనుయాద్రై
ఆగష్టు పంధొమ్మిదన్నా దడాగదు భైరవా!

69. పింఛము లేని కృష్ణపాత్ర
పింఛను రాని లంచగొండుద్యోగి, దొంగల జడి
పించ లేని పోలీసు, కను
పించగ నమస్కరించ మనస్కరించదు, భైరవా!

70. నోట్లో మాటే రానోడికే
నోట్లో యిచ్చి మాట్లాడమనడం, నాట్లోగింజలేసి
ఏట్లో వరద నీళ్లకని, వా
కిట్లో కూర్చుని, చీకట్లోకి చూడ్డం, భైరవా!

71. వేరే ఉద్దేశమేమీలేని
వారాలబ్బాయి ఆడవారి వస్త్రధారణపై
మురళీ మోహరించాడని
నారీలోకమెల్ల నూరిరి కారాలు, భైరవా!

72. కాక బుట్టి మళ్లీ చంద్రుడు
లేఖరాసె కేంద్రానికి, భాగ్యనగర పరిపా
లకుడు గవర్నరేమిటని?
పోకాయె అడకత్తెర్లో కేంద్ర పోకడ భైరవా!

73. చట్టంలో ఉన్నవే చేసాము
చుట్టాలేమీ కాదు మాకుమీరు, కొట్లాట మాని
చెట్టాపట్టా లేసుకునుంటే
చూట్టానికి బాగుండుననియె చూడుము, భైరవా!

74. ఎవడు ఫాసిస్టు వారసు
డెవడు కులరేసిస్టు, వాడెక్కిన అందల
మెవడి స్వేద ఫలితమో
ఎవడికా దేవరహస్యము తెలియదు? భైరవా!

75. గడువు పెంచనని కోర్టు
అడుగడుగు రాజకీయాలనర్థ దాయకమ్ము
లడు గంటును విద్యాప్రగతి
గొడవలు మాని కౌన్సిలింగు కోరుము, భైరవా!

76. రేపులధికపు దేశంలో
రేపును గూర్చిన భయాలే ఏ స్త్రీకైనా! రేపూ
మాపూ కామపు కైపులో పా
పపు పనులొనర్చు వాడిని పాతేయి, భైరవా!

77. పెనం నుంచి పొయ్యి లోనికి
క్షణం పట్టదు పడడానికి; రైతుబిడ్డల
ప్రాణం తీసి మిల్లర్లకు ప్ర
దానం చేసే దురాలోచన తగదు, భైరవా!

78. అమ్మ ఉప్పు, అమ్మ క్యాంటీను
అమ్మ ఫార్మసీ, అమ్మ మినరల్వాటరు, ప్రేమతో
అమ్మ బేబీ కేర్‌కిట్టు లిస్తే
అమ్మన్జూసి దొర, బాబులనిరి హమ్మమ్మా, భైరవా!

79. అమ్మకానికి పసికందులు
నమ్మకంగ దొరుకుతారు నానాస్పత్రులలో,
అమ్మడికి పెళ్లి కాకున్నా, తా
నమ్మయ్యిందాడపిల్ల కననుకున్నా! భైరవా!

80. గోలకొండలో పంద్రాగస్టు
గోలకుండాలి గదా గుండెల్లో ధైర్యం! దొరలో
గోల తెలంగాణా, నిజాం ఎ
గోల స్ఫూర్తిని పొందినట్లున్ దోచెను, భైరవా!

81. విజయవాడలో విడిది
ప్రజలకు చేరువగా ఉంటే ప్రజా ప్రతినిధి
సజావుగా పాలనగునను
ప్రజలది భ్రమేనా భ్రమరాంబ కెరుక, భైరవా!

82. నీకూ నాకూ పోటీ చేతల్లో
సైకిలు నాది కారు నీది పైపై అని చంద్రుళ్లు
పైకి ధైర్యంగున్నా, చేతుల్లో
లేక పైసా, సాయమడిగిరి కేంద్రాన్ని, భైరవా!

83. మోడీ లాంటి లీడరు మన
కేడీ అని ఆల్‌కాంగిరేసు క్యాడరు గుబులై;
ఓడిన పాపం రాహులు బు
ల్లోడిపై నెట్టి ప్రియాంకకు మొక్కిరి, భైరవా!

84. ఓటి పడవ చేరదొడ్డని
ఏటి కెదురీదే కష్టం నాకేమిటనుకుని
నూటికి యాభై మందసలు
పోటీకే దిగక ముంచిరి పార్టీని, భైరవా!

85. రాకుమారుడు రాహులుడు
రాకున్నా లేకున్నా పార్టీకి రాదని నష్టము
కాకుల గుంపొకటి పార్టీ తీ
వికి తెమ్మని రాంకరుగా ప్రియాంకన్ భైరవా!

86. కారులిన్నవసరమా సన్న
కారు దేశానికి? పెట్రోల్ దిగుమతులెక్కువై
కారు మబ్బులు కమ్మి జనుల్ బి
కారులై కలుషిత ధూమాల కెరలైరి భైరవా!

87. పరదేశి ప్రధానమంత్రా
సరి కాదని సణిగిన నాయకులంతా తమ
వరపుత్రులు పరదేశ
పురాధీశులైతే, వర్షింత్రు పొగడ్తల్ భైరవా!

88. కనిపిస్తున్న కరవు ఛాయల్లో
వినిపించును విస్పష్ట అవిశ్రాంతాకలికేక
కనికట్టు ప్రభుత్వ పాలనన్
వినిపించుకోని అధికార్ల వైఖర్లో, భైరవా!

89. లక్షిస్తాం ప్రతి కుటుంబానికి
లక్షణంగా రుణమాఫీ అమల్జేసి పేదరైతున్
రక్షిస్తా, అవినీతిపరుల్నీ
శిక్షిస్తానని ముఖ్యమంత్రి, శీఘ్రంగా, భైరవా!

90. సమగ్ర సర్వే  ముగుస్తుంద
సమగ్రంగానని సణిగిరి సంశయ వాదులు,
సమన్యాయం జరిగితేనే
సమసమాజంలో 'సర్వేజనా స్సుఖినో', భైరవా!

91. పోవడానికీ కరువు బాధ
చావడమే మార్గమై అన్న దాత, కోలుకుని
లేవడానికే లేనిచోట
కావడా! శ్రీహర నేడ్చినా, కనరాడు భైరవా!

92. మారిస్తేనే తలపాగాలు
ఊరిస్తున్న కోటలో వేయొచ్చు 'పాగా'ని మనసు
వారిస్తున్నా వినక నేతలు పై
వారిచ్చే పదవికై మార్చిరి పార్టీలు, భైరవా!

93. అడిగిన విప్వరు గానీ
అడగని వాటికి జారీ చేస్తారార్డినెన్సులు,
కడగళ్లపాల ముంపూళ్లను
కడిగినా పోదు పోలవరం కంపిక, భైరవా!

94. అనవసరపు కలహాలతో
ఘనసమయము ధననష్టము కలుగుటకన్నను
మనసిచ్చి పుచ్చుకు మన
లిన, తెనుగు నేల ప్రగతి లోగిలౌ, భైరవా!

95. పిల్లీ పిల్లీ పోట్లాడుకునే
గల్లీలో కొచ్చిన కోతెంచక్కా పిల్లుల్ని మా
యల్లో పెట్టి రొట్టెతిన్న, లె
వెల్లో వున్నాయీ నాటి కథలు వెతలు, భైరవా!

96. వెన్నెల కాంతుల్ వెదజల్లు
వన్నెల చంద్రుడు రాత్రి దివ్వె, కలువ రేడు;
ఉన్నారిద్దరు చంద్రులు మన
కున్న చీకటి వెతలు తీరునానేడు, భైరవా!

97. చంద్రునికి వృద్ధిక్షయాలు
ఇంద్రునికి స్వర్గాధిపత్య నిత్య వ్యధలును
సంద్రమున కాటుపోటులు
ఇంద్రియలోలునికి సహజ మిబ్బందుల్, భైరవా!

98. కలిసి కలహించుట కన్న
కలివిడిగా, విడి, హాయిగా కలియుట మేలు
నేలపై గీచిన గీతలు
నిలువ లేదేనాడూ స్థిరమై నిజముగ, భైరవా!

99. త్రిలింగ దేశ చరిత్ర ఉ
జ్జ్వలంగా ఉండాలనుకుంటే జయించాలి పట్టు
దలల్ని, కలసి మెలసి నడ
వాలందరూ పట్టువిడుపుల వారధిన్, భైరవా!

100. బంగరు తెలంగాణాంతయు
అంగరంగ వైభోగ తరంగాల వర్థిల్లును గాక!
సంగర శీలతన్ మహాతు
రంగమై సాగుగాక, ఆనందాంధ్రప్రదేశ్, భైరవా!

★★★★★

# మంగళమ్!

కాలపు కావలిరాయడ!
కాలాని కావల యావల కాన్పించు దేవతా!
కాలపు క్రీడా ఫలకాన
కాలుడ వై కాళితో పాచిక లాడు, భైరవా!

గర్వమతిశయించి బ్రహ్మ
సర్వము తన సృష్టిక్రమ సంభూతమన, నఖ
పర్వమున పంచమశిర
ఖర్వమొనర్చి బ్రహ్మకపాల కరుడౌ, భైరవా!

భైరవ! నీ నామోచ్చారణ
రౌరవాది నరక విముక్తి రావమై వెలుగున్
గౌరవమది నీ సన్నిధి
నీరవ నిబిడాంధకార నిర్మూలా, భైరవా!

# రక్షరేఖ

ద్వాదశ జ్యోతిర్లింగ ద్వార రక్షకా!
ఏబది రెండు శక్తిపీఠ సంరక్షకా!
కాపాలికా, అఘోరుల కార్తరక్షకా!
పాతాళ, విక్రాంత భైరవలోక రక్షకా!

కాశీ, ఉజ్జయినీ ఇత్యాది మహాదేవ ఆలయ సంరక్షకా!
కర్ణాటకా, మరాఠా, తమిళుల గ్రామదేవతా!
గంగాదికార గౌడ కులదేవతా!
సర్పాభరణ భూషణా!  వ్యాఘ్ర చర్మాంబరధారీ!

శునక వాహనా! శనిగ్రహరూపా! నిధినిక్షేప సంరక్షకా!
నేవారు తెగల రక్షక దైవమా! శంకర వినుత కాలభైరవా!
మార్గశిర కృష్ణ పక్ష అష్టమి సంభూతా!
వైరావర! భైరావర! ఎట్టు  దిక్కు రక్షకా!

అసితాంగ, రురు, చండ, క్రోధ, ఉన్మత్త,
కపాల, భీషణ, సంహార రూప కాలభైరవా!
ఉగ్రరూప కాలాంతక మహా శివరూపా!
కాలభైరవా! పాహిమాం! పాహిమాం! పాహిమాం!

## Dr. LANKA SIVA RAMA PRASAD



M.B.B.S; M.S (General Surgery);
M.Ch (Cardio Thoracic & Vascular Surgery)
FIVS (Fellow in Vascular Surgery)
Post Graduate Diplomate in Human Rights
Post Graduate Diplomate in Television Production
Web Engineer- Web Designer
Member of Indo- Asian Poetry Society
Founder of Writer's Corner / Srijana Lokam
Columnist - Andhra Jyothi (Nivedana)
Cell Animation Artist (Heart Animation Acadamy - Hyderabad)
Computer Animation Specialist (Pentafour- Chennai)
Founder of Waves (Warangal Aids Voluntary Educational Society)

# డాక్టర్ లంకా శివరామప్రసాద్ రచనలు

1. **సత్యాన్వేషణలో (లజ్జ–2012) (నవల) :** ప్రేమ నుంచి పేదరికం వరకూ, చరిత్ర వక్రీకరణల నుంచి ఇప్పటి యుద్ధాలవరకూ అనేక అంశాలను రచయిత కథారూపాలతో పాఠకుల ముందు పెట్టిన తీరు విలక్షణంగా ఉంది. (ఇండియాటుడే).

2. **ఆల్కెమీ (కవిత్వం) :** 'కవిత్వం ఒక ఆల్కెమీ'.

3. **How to be Happy :** a highly popular book of Prasad's narration and Jayadev's Cartoons.

4. **వానమబ్బుల కాంతిఖడ్గం (కవిత్వం) :** స్త్రీ పుట్టిన నాటినుంచి గిట్టేవరకూ పడే కడగళ్లను కవిత్వీకరించిన కవితామాలిక.

5. **సంఖ్యాశాస్త్రం :** సంఖ్యలలోని అద్భుతాలను వివరించే మార్మికశాస్త్రం.

6. **డా. జయదేవ్ కార్టూన్లు :** ప్రసాదు ట్యాన్లు+డా. జయదేవ్ కార్టూన్లు – ఓ కొత్త ప్రయోగం (ఆంధ్రజ్యోతి)

7. **జీనోమ్ (సప్తమ అంతర్థానం) :** తెలుగులో తొలి బయోటెక్నాలజీ నవల. అనేక దేశాల తత్త్వ, మత, సమాజ, విజ్ఞాన శాస్త్ర రంగాలలో మానవజాతి సాగించిన అద్భుత జిజ్ఞాసాయాత్రకు ఆధునికాక్షరభాష్యం (నడుస్తున్న చరిత్ర – ఇండియాటుడే).

8. **టీకప్పులో తుఫాను (కవిత్వం) :** పంచభూతాల ఉత్పత్తిపై ప్రాచీనుల ఊహలు, నవీన మానవుని కాలుష్యదురాక్రమణలను వివరించే దీర్ఘకావ్యం.

9. **Shades (Poetry - English) :** A rare piece of work; Shades is not a collection but a revelation. ( Dr. Jayadev)

10. **The Twilight Zone (Poetry - English)** is about the final scene of a life's drama.

11. **స్వప్నశాస్త్రం (తెలుగు) :** స్వప్నాలపై, స్వప్న విశ్లేషణలో తెలుగులో వచ్చిన ఏకైక సాధికారక గ్రంథం. (వార్త)

12. **In Search of Truth (English Novel) :** What is the ultimate Truth? a book about Death with subliminal Message.

13. **తంగేటి జున్ను (కవిత్వం) :** తీయగా, స్వచ్ఛంగా ప్రవహించిన కవితాజలధార.

14. **Soundarya Lahari (Poetry-English) :** Highly acclaimed book that has reached many places. (Sankaracharya's mystic poems explained and translated in modern perspective)

15. **Bhagavatam (Poetry-English) :** An abridged Version of Potana's Bhagavatam in simple, lucid English. The second revised edition with commentary is released.

16. **మూడు స్వప్నాలు ఒక మెలకువ (కవిత్వం) :** ముగ్గురు కవులు (పొట్లపల్లి శ్రీనివాసరావు, రామా చంద్రమౌళి, లంకా శివరామప్రసాద్‌ల కవిత్వఝురి).

17. **సుప్రసన్నాచార్య 'సాంపరాయం'** – ఇంగ్లీషు అనువాదం.

18. **రామా చంద్రమౌళి 'Fire & Ice' –** ఇంగ్లీషు అనువాదం

**<u>బహుళ ప్రజాదరణ పొందిన సప్త అనువాద కావ్యాలు:</u>**

19. **ఇలియాడ్ (తెలుగు) :** హోమర్ ప్రఖ్యాత రచన తొలిసారిగా తెలుగులో అందరి మన్ననలను పొందిన మహాకావ్యం. (ఆంధ్రజ్యోతి)

20. **ఒడెస్సీ (తెలుగు):** హోమర్ రచించిన ఒడెస్సీ – మహాభారత కావ్యంలా సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తే కథల్తో సాగే మహాకావ్యం. (ఇండియాటుడే)

21. **ఎపిక్ సైకిల్ (ఇతిహాసచక్రం–తెలుగు) :** గ్రీకువాఙ్మయంలో మూడవ భాగంగా వెలువడి ఎన్నో విశేషాలను తెలియజెప్పే కావ్యం. (ది హిందూ)

22. **ఈనీడ్ (Aeneid) :** వర్జిల్ మహాద్భుత రచన – తెలుగు అనువాదం

23. **తీర్థయాత్రికుని ప్రగతి (The Pilgrim's Progress) :** జాన్ బున్యన్ ప్రసిద్ధ రచనకు తెలుగు అనువాదం.

24. **డాంటే రచన డివైన్ కామెడీ - Dante's Divine Comedy** – తెలుగు అనువాదం.

25. **జాన్ మిల్టన్ ప్రసిద్ధ రచన – Paradise Lost - Paradise Regained (పారడైజ్ లాస్ట్ – పారడైజ్ రిగైన్డ్)** – తెలుగు అనువాదం.

26. **కత్తి అంచుపై...** – తెలుగు సాహిత్య చరిత్రలో వెలువడిన తొలి Noir (Black-చీకటి) నిశీధి కథల సంపుటి.

27. **దీప నిర్వాణగంధం** – మృత్యువు గురించి వివరించే అనేక అసాధారణ సంఘటనలు, కవిత్వాలు, నవీన శాస్త్ర విశ్లేషణలతో కూడిన పరిశోధనా గ్రంథం.

28. **అక్షరార్చన** – ఆంధ్రజ్యోతి నివేదనలో ధారావాహికంగా ప్రచురించబడిన వేదాంత విషయాల కదంబం.

29. **క్రీస్తు అద్భుతగీతాలు** – కరుణ, అద్భుత రసాలతో నిండిన కమనీయ కవిత్వ సంపుటి. ప్రపంచ ప్రసిద్ధ కవుల రచనలు క్రీస్తు జీవిత చరిత్ర.

30. **తమిళ సరస్వతి అందెల రవళి** – సంగం కాలం నాటి అద్భుత కవితా సంపద – వీర, శృంగార రసవాహిని.

31. **నామదేవొ ధసాల్ కవిత్వం** – ఈనాటి నుంచి ఎవరూ కవిత్వాన్ని అస్పష్టంగా రాయవద్దు' అని శాసించిన మరాఠి కవి ధసాల్ కవిత్వం.

32. **శాంతి యుద్ధం** – మొదటి ప్రపంచ యుద్ధపు ఘట్టాల్ని, ప్రజలపై దాని ప్రభావాన్ని కవుల మాటల్లో వివరించే కవితల సంకలనం.

33. **డబ్బు–మని–షి** – హాస్యరస ప్రధానంగా ప్రపంచ కవుల కవితలకు తెలుగు అనువాద సంపుటి.

34. **విలియం బ్లేక్ కవిత్వం** – తన మార్మిక కవిత్వం, చిత్ర రచనలతో ప్రపంచాన్ని అబ్బురపరచిన బ్లేక్ కవిత్వ నిధి.

35. **ఫాస్ట్–గేథే రచన** – జర్మన్ సాహిత్యంలో తలమానికమై అత్యధిక ప్రాచుర్యాన్ని పొందిన విషాదాంత నాటకం. 'ఆత్మను సైతానుకు అమ్మిన మానవుడిగా' తెలుగులో వెలువడినది..

36. **ప్రపంచ ప్రసిద్ధ కథలు** – విశ్వవిఖ్యాత కథకుల ప్రసిద్ధ కథలు.

37. **కుయ్యోమొర్రో శతకం** (ఛందోబంధ రహితం)

38. **మూడు ప్రాచీన గ్రీకు నాటకాలు** – ఇడిపస్ రెక్స్, ఏంటిగొని, ట్రోజన్ వుమెన్ – ప్రపంచ ప్రసిద్ధికెక్కిన విషాదాంత నాటకాలు – తెలుగులో.

39. **భైరవ శతకం** (విభజనానంతర కవిత్వం)

40. **Bouquet of Telugu Songs and Lyrics (Telugu Learning Kit)**

## త్వరలో...

**41.** **కలలు-విశ్లేషణ - స్వప్నశాస్త్రం రెండవభాగం (త్వరలో)**

**42.** **శిలప్పదికారం -** కాలి అందియ కథ. తమిళ మహాకావ్యానికి దీటైన తెలుగు అనువాద కావ్యం. **(త్వరలో)**

**43.** **క్రీస్తు నడచిన దారి -** కరుణామయుడి పదముద్రలపై కవుల కవితాభినివేశం. **(త్వరలో)**

**44.** **The Poems of Kuppam -** సీతారాం రచనకు ఇంగ్లీషు అనువాదం- **'Montages'.**

**45.** **దళిత వ్యాకరణం (The broken grammar) -** తుల్లిమల్లి విల్సన్ సుధాకర్ రచనకు ఇంగ్లీషు అనువాదం.

**46.** **మాకూ ఓ భాష కావాలి (We need a language)-** తుల్లిమల్లి విల్సన్ సుధాకర్ రచనకు ఇంగ్లీషు అనువాదం.


**47.** **అగ్నివృక్షం (The tree of Fire)-** ప్రొఫెసర్ అనుమాండ్ల భూమయ్య రచనకు ఇంగ్లీషు అనువాదం.

**48.** **రక్తకాసారం (The Blood Pond)-** అంపశయ్య నవీన్ ప్రఖ్యాత నవలకు ఇంగ్లీషు అనువాదం.

**49.** **Eighteen English Poets -** తెలుగులో **(త్వరలో)**

**50.** **మస్నవి -** మౌలానా జలాలుద్దీన్ రూమి అలౌకిక ద్విపదలు- తెలుగులో (త్వరలో)


**51.** **This is no streaking -** K.K. Menun Stories into English.




విభజనానంతర కవిత్వం-2014

# భైరవ శతకం


(ఛందో బంధ రహితం)



ఆగమనానంతర ప్రకటన
ఆగష్టు సీజరు జనగణనాజ్ఞాకాలంలోనే!
ఆగమాగమై బెత్లెహేము
రాగా, ఆ లోగిల్లో జనించె రక్షకుడు, భైరవా!



అన్నదమ్ముల తగాదాలో
అన్నీ పోగొట్టుకుంటారన్న కథేగా భారతం!
అన్నీ తెలిసిన మన నేత
లెన్నాళ్లీదుతారీ తెలుగు అఖాతం, భైరవా!



బంగరు తెలంగాణాంతయు
అంగరంగ వైభోగ తరంగాల వర్ధిల్లును గాక!
సంగర శీలతన్ మహాతు
రంగమై సాగుగాక, ఆనందాంధ్రప్రదేశ్, భైరవా!



డాక్టర్ లంకా శివరామప్రసాద్